


# సేవల్లో మరింతగా ఎదగాలి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింతగా ఎదగాలనీ, పదిమందికి అండగా నిలవాలని ఖమ్మం ఎంపీ, టీఆర్ ఎస్ లోక్‌సభ పక్షనేత నామ నాగేశ్వరరావు అన్నారు. నామ సేవా సమితి సభ్యులు రేగళ్ల కృష్ణప్రసాద్ కొనుగోలు చేసిన నూతన మహేంద్ర తార్ కారును ఎంపీ నామ ప్రారంభించారు. ఖమ్మం నగరంలోని మహేంద్ర షోరూంకు వెళ్లి వాహనాన్ని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ లోక్ సభ పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా కేపీకి అభినందనలు తెలిపారు. నామ సేవా సమితి కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొని ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ఈకార్యక్రమంలో రైతు బంధు సమితి ఖమ్మం జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, నామ సేవా సమితి సభ్యులు, ఎంపీ నామ అనుచరులు, అభిమానులు పాల్గొన్నారు.









